# ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

బేగంపేట్, నవంబర్ 17 : ముస్లింల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేసిందని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్ట మసీదు ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. మసీదులో ముస్లిం సోదరులు ప్రార్థనలు ముగించుకొని బయటకు వచ్చిన అనంతరం వారిని కలిసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గం పరిధిలో చేసిన అభివృద్ధిని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లింలు మంత్రిని సన్మానించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్‌పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ అరుణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, యాసిన్, రషీద్, షకీల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



రాంగోపాల్‌పేట్ నల్లగుట్ట మసీదు వద్ద ముస్లింలతో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

### గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ మద్దతు

సనత్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతును తెలిపింది. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద అసోసియేషన్ ప్రతినిధులు మంత్రిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. త్వరలో పెద్దఎత్తున ఏర్పాటు చేయబోయే సమావేశానికి హాజరు కావాలని మంత్రిని ఆహ్వానించారు. మంత్రిని కలిసిన వారిలో ప్రతినిధులు ఉమామహేశ్వర్, సయ్యద్, రఘు, ప్రశాంత్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 52 కంపెనీలతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- మరో హైటెక్‌సిటీగా తుక్కుగూడ
- మంత్రి సబితా ఇంద్రారెడ్డి


మహేశ్వరం, నవంబర్ 17: మరో హైటెక్‌సిటీగా తుక్కుగూడ దినదినం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్‌నగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రికి పెద్దఎత్తున మున్సిపాలిటీ ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయమన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. రూ.6600 కోట్లతో శంషాబాద్ నుంచి తక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు రానుందన్నారు. అతి త్వరలోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందనున్నదన్నారు. ఇప్పటికే 52 కంపెనీలు వచ్చాయని, పాక్స్‌కాన్ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. కందుకూరు మండలానికి 450 పడకలతో మెడికల్ కళాశాల రానున్నదన్నారు. పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే ఆసరా పింఛన్లను రూ. 2016 నుంచి రూ.5016 వరకు, 93 లక్షల మందికి ప్రతి ఇంటికి రూ.5 లక్షల బీమా, రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, వికలాంగులకు రూ.4016 నుంచి 6016 వరకు పెంపు, రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, సౌబాగ్యలక్ష్మి ద్వారా నెలకు రూ.3వేలు, 400లకే గ్యాస్ సిలిండర్‌ను ఇవ్వనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, రెడ్డిగళ్లసమన్, సప్పిడి లావణ్యారాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామ్యూల్‌రాజు, మహిళా అధ్యక్షురాలు పద్మ భాస్కర్‌రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సర్దార్‌నగర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

# బీజేపీ, కాంగ్రెస్‌లకు చెప్పుకోవడానికి ఏమీ లేదు

## ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కొత్తపేటలో ఇంటింటి పాదయాత్రలో ఓ బామ్మను కలిసి ఓటు అడుగుతున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 17 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు మేలు చేశానని, కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు చెప్పుకోవడానికి ఏమీ లేక పోవడంతో ఏదో విధంగా గెలిచి ఆదాయం పెంచుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్త, సీనియర్ నాయకుడు లింగాల నాగేశ్వర్‌రావు, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, తోట మహేశ్‌యాదవ్, రాగిరి ఉదయ్ గౌడ్, జహీర్‌ఖాన్, మహేశ్‌రెడ్డి, మల్లెపాక యాదగిరి, సాయికుమార్, వరుణ్, జోగు రాములు, కొమ్ము బాబు, కంఠం శ్రీనివాస్, మోరు సురేశ్, నిఖిల్ గౌడ్, తాళ్ల శ్రీశైలం గౌడ్, కన్నయ్య, టి.గజేందర్ సింగ్, జవ్వాజి వెంకటేశ్, నాలుకల నర్సింగ్, మహిళా నాయకురాళ్లు రూపాసింగ్, పద్మ, శ్వేతా రెడ్డి, విజయగౌడ్‌తోపాటుగా పలువురు నాయకులు, ఉద్యమకారులు, పార్టీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వడ్డెరుల సమస్యలను పరిష్కరిస్తా

## కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



వడ్డెరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, నవంబర్ 17 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజులరామారం సర్కిల్(డివిజన్)లోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన నియోజకవర్గం వడ్డెరుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వడ్డెర కులస్తులు అంతా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు మద్దతుగా నేతల ప్రచారం

కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలంటూ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రతులను ప్రజలకు అందజేసి, బీఆర్ఎస్‌కు ఓటు వేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా కేపీ వివేకానంద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్ హయాంలో అద్భుత ప్రగతి

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాన్ని అందిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ

మాదాపూర్, నవంబర్ 17: బీఆర్ఎస్ హయాంలో శేరిలింగంపల్లి అద్భుత ప్రగతి సాధించిందని కాలనీల్లో అంతర్గత, ప్రధాన రహదారులతోపాటు కాలనీల్లో మౌలిక వసతుల కల్పించి అగ్రగామిగా తీర్చిదిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ మొదటగా చందానాయక్ తండా, సర్వే ఆఫ్ ఇండియా, సాయి నగర్, అయ్యప్ప సొసైటీ, మెగా హిల్స్, హరిజన బస్తీ, సాయినగర్ తండా, అరుణోదయ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో శేరిలింగంపల్లిలో ఇప్పటి వరకు రూ.9వేల కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అనంతరం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ఆర్‌టీసి కాలనీ, మైత్రి నగర్ కాలనీ, మదీనాగూడ, ఆర్‌కే నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ శేరిలింగంపల్లిలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిని కాలనీల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు, కాలనీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కంటోన్మెంట్‌లో కారు జోరు

## అభ్యర్థి లాస్యనందితకు అడుగడుగునా జననీరాజనం



కంటోన్మెంట్ 4వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి జి.లాస్యనందిత, బీఆర్ఎస్ నాయకులు

కంటోన్మెంట్, నవంబర్ 17 : పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందిత అన్నారు. శుక్రవారం కంటోన్మెంట్ నాలుగోవ వార్డులోని గాంధీనగర్, ఎల్ఐసీ కాలనీ, ఫిషర్ పురా, కంటోన్మెంట్ క్వార్టర్స్, పికెట్ ప్రాంతాల్లో స్థానిక మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి జి.లాస్యనందిత మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లో ప్రతి ఇంటా జై బీఆర్ఎస్ నినాదం వినిపిస్తుందని తెలిపారు.

# సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చిన వారికి గులాబీకండువా కప్పుతున్న బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, నవంబర్ 17 : రామంతాపూర్ రాంశంకర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడిపల్లి ప్రశాంత్‌రెడ్డితోపాటు కాలనీవాసులు 40 మంది ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిద్ధాంతాలకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన చాలా మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సర్వబాబు యాదవ్, డివిజన్ అధ్యక్షులు ముస్తాక్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.